ప్రజాశక్తి

సోమవారం 4 నవంబర్ 2024



ఆర్‌టిసి డిపోలో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు: నెల్లూరు జోన్ ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు కందుకూరు డిపోకి సాధారణ తనిఖీ లో భాగంగా ఆదివారం వచ్చారు. వెంకటేశ్వరరావుకి డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. తర్వాత ఈడి డిపో గ్యారేజ్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం సిబ్బంది అందరికి కూడా తమ వంతుగా ఒక మొక్క నాటాలని, అది చాలా మంచిది అని హితవు పలికారు. నూతనంగా కార్తీక మాసం సందర్భంగా పంచారామాలు, అరుణాచలం, శబరిమల క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు గురించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. తమ ఉత్తమ సేవలు అందించిన డ్రైవర్,కండక్టర్, మెకానిక్ లకు ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు అందించారు. ప్రయాణికుల సౌకర్యం వారి కోరికను మన్నించి కందుకూరు నుంచి నెల్లూరు కు బస్సు సర్వీసులు పెంచడం గురించి కూడా త్వరలోనే ఒక మంచి నిర్ణయం తీసుకుంటామన్నారు. డిపో మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్ ఉన్నారు.

మొక్కలు నాటుతున్న ఆర్‌టిసి ఈడి గిడుగు వెంకటేశ్వర్రావు

'డిఆర్‌సి'లో గళమెత్తిన అధికారపక్షం..!

అధికార టిడిపి ఎంఎల్‌ఎలు డిఆర్‌సి (జిల్లా సమీక్షా సమావేశం)లో ప్రజా సమస్యలపై గళమెత్తారు. తమ పార్టీ అధికారంలో ఉన్నా అధికారులు పనితీరు సరిగా లేదంటూ ఏకరువు పెట్టారు. గత ప్రభుత్వంలో అనేక సమస్యలు పక్కన పెట్టారని, అభివృద్ధి కుంటుపడిందని ఇప్పుడైనా పూర్తి చేస్తారా అంటూ నిలదీశారు.. కంటైనర్ టెర్మినల్ పునఃప్రారంభించాలని, గిరిజను సమస్యలు పరిష్కారించాలని, స్థానికంగా అభివృద్ధి చేయాలంటూ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.వైసిపి ఎంఎల్‌సిలు సైతం స్థానిక సమస్యలపై తమ గళం వినిపించారు.ఎన్నో యేళ్ల తర్వాత నిర్వహించిన డిఆర్‌సి సమావేశం వాడివేడిగా సాగింది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తనను అగౌర్వపరిచారంటూ అలిగి వెళ్లిపోయారు.

◆ప్రజా సమస్యలపై ఏకరువు
◆అధికారుల నిలదీత
◆ఎంపి 'వేమిరెడ్డి' అలక

డిఆర్‌సి సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మంత్రి ఎన్‌ఎండి ఫరూక్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నూతన ప్రభుత్వంలో తొలిసారి డిఆర్‌సి సమావేశం నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ అధ్యక్షతన నూతన జెడ్‌పి సమావేశ మందిరంలో ఆదివారం మధ్యాహ్నం సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వం డిఆర్‌సిని పూర్తిగా రద్దు చేసింది. కొత్త ప్రభుత్వం దీనిని పునరుద్ధించింది. సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అనేక సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. కృష్ణపట్నంప పోర్టు కంటైనర్ టెర్మినల్ లేకపోవడంతో 1.50 లక్షల టన్నుల బియ్యం ఎగుమతులు నిలిచిపోయాయని, రైతులు, మిల్లర్లు నష్టపోయారని 10 వేల మంది ఉద్యోగుల కొల్పోయారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పునప్రారంభించేలా చూడాలని కోరారు. గత ప్రభుత్వంలో తమ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడ్డాయని, ఇప్పుడైనా ప్రారంభించాలన్నారు. జిల్లాలో గిరిజనులు పరిస్థితి దయ నీయంగా ఉందన్నారు. సగం మందికి అదార్ , రేషన్‌కార్డులు లేవన్నారు. వీరందనికీ న్యాయం చేయాలని, అందుకే ఈనెల 8న గిరిజనులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి, వారికి న్యాయం చేసేలా చూస్తామన్నారు. నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎంతో కాలంగా చెబుతున్న సమస్యను ప్రస్తావించారు. పొట్టేపాళెం కలుజుపై బ్రిడ్జి కోసం గత సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చి తప్పారన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా దానిని పూర్తి చేయాలన్నారు. డైకాస్‌రోడ్డు- కొత్తూరు, నెల్లూరు - జొన్నవాడ ప్రాంతాల్లో బ్రిడ్జిలు పాతపడిపోయిన కూలేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. వాటిని వెంటనే నిర్మించాలన్నారు. ఆమంచర్ల వద్ద ఇండస్ట్రీయల్ పార్క్ కోసం 562 ఎకరాలు భూమి తీసుకున్నారని, పెండింగ్‌లో ఉందని దానిని పూర్తి చేస్తే పదివేల మందికి ఉద్యోగాలు వస్తాయని, ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలన్నారు. కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తొలిసారి సభలో తన గళం విప్పింది. ఇరిగేషన్ శాఖలో లస్కర్లు పనిచేస్తున్నారని, ఏన్నో యేళ్ల నుంచి జీతాలు ఇవ్వడం లేదని, వారు ఎలా పనిచేయాలని నిలదీశారు. గ్రామీణ ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులు శుభ్రం చేయడం లేదని, దీని కారణంగా గ్రామీణ ప్రజలు ఆనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. సాగునీటి సంఘాలు జరుగుతోన్న నేపథ్యంలో ఓటర్లు జాబితాను సరిచేయాల్సిన అవసరముందని చెప్పారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

సమావేశంలో తమ గళం విప్పుతున్న ఎంఎల్‌ఎలు సోమిరెడ్డి, కోటంరెడ్డి తదితరులు

వైసిపి ఎంఎల్‌సిలు నోరు విప్పారు..!

వైసిపికి చెందిన ఎంఎల్‌సిలు తమ వాడిని వినిపించారు. గతంలో వారు ప్రభుత్వం ఉండడం, మాట్లాడానికి అవకాశం లేకపోవడంతో ఈ సమావేశంలో వారు మాట్లాడారు. ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి, జాఫర్ సాహెబ్ కాలువల్లో వాల్ నిర్మాణం చేశారని, అది భూమిని సమాంతరంగా ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, దానిని పెంచాలన్నారు. ముత్తుకూరు గేట్ సెంటర్‌లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేశారని, అక్కడ బ్యూటిఫికేషన్, సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని మంత్రులను కోరారు. జాతీయ రహదారుల వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని కోరారు.ఎంఎల్‌సి తూమాటి మాధవరావు మాట్లాడుతూ రామయపట్నం ప్రవేటు వ్యక్తులకు ఇస్తున్నారని, అక్కడ పరిశ్రమలు ఏర్పాటు ఎంత వరకు వచ్చిందని. అనే అంశాలపై మంత్రులను నిలదీశారు. ఏన్నో యేళ్ల తర్వాత ప్రజా సమస్యలపై అధికార పక్ష ఎంఎల్‌ఏలు, వైసిపి ఎంఎల్‌సిలు మాట్లాడారు. సమావేశంలో మంత్రులు పి. నారాయణ. ఆనం రామ నారాయణ రెడ్డి, జెడ్‌పి ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ ఓ .ఆనంద్, జెసి కార్తీక్, ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్, ఎంఎల్‌ఎలు కావ్య కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'వేమిరెడ్డి' అలక..!

నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి డిఆర్‌సి సమావేశంలో మనస్తాపానికి గురయ్యారు. అతిథులను వేదిక మీదకు నెల్లూరు ఆర్‌డిఒ అనూష ఆహ్వానించారు. అప్పుడే అక్కడకు వచ్చిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని వేదిక మీదకు ఆహ్వానించారు. అందరికీ బొకే ఇచ్చారు. ఎంపికి బొకే ఇవ్వకుండా సమావేశం ప్రారంభించారు. దీంతో ఆయన మనస్థాపానికి గురై అక్కడ నుంచి వెళ్లిపోయారు. మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, కలెక్టర్, ఆర్‌డిఒ వచ్చి పొరపాటు జరిగిందని.. రావాలని కోరినా ఆయన వెళ్లిపోయారు. అన ంతరం మంత్రులు ఎంపికి క్షమాపణలు చెప్పారు.

అసాంఘిక కార్యక్రమాల నివారణకు చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో జరిగే అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేసేందుకు నాకా బంద్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించామని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శనివారం రోజు అర్ధరాత్రి 1 గంట వరకు జిల్లాలోని అన్ని ప్రధాన రహదారుల్లో నాకా బంద్ చేపట్టామన్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారి పై విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టారు.క్షుణ్ణంగా వాహనాలు చేసి తనిఖీ నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా, అక్రమ రవాణా అడ్డు కట్టకు ముమ్మరంగా చర్యలు చేపట్టామన్నారు. జాతీయ రహదారులపై రాంగ్ రూట్ లో వెళ్లవద్దని వాహనదారులకు సూచనలు చేశారు.

సమన్వయంతో పనిచేయండి..!

○కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
○నేతలకు ఇన్‌ఛార్జి మంత్రి ఫరూక్ సూచనలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కూటమి ప్రభుత్వంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు కలిసి సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ అన్నారు. నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన కూటమి నాయకుల సమావేశం జరిగింది. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, నియోజకవర్గాల వారీగా కూటమి నాయకుల మధ్య సమన్వయం, జిల్లా అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలు, దేవాలయ పాలకమండళ్లు ఎంపిక, ఇతర నామినేటెడ్ పదవుల భర్తీ, ఇతర అంశాలు అజెండాగా సమావేశం సాగింది. ఏదైనా సమస్య వచ్చినప్పుడు అందరూ కలిసి కూర్చొని మాట్లాడలని ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అనేక పథకాలు ముందుకు తీసు కొసుకొచ్చిందని వాటికి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర పట్టణాభివృద్ధి పురపాలక శాఖ మాత్యులు పొంగూరు నారాయణ, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు వేములపాటి అజయ్ కుమార్, నూనె మల్లికార్జున యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.

ఫరూక్‌ను సన్మానిస్తున్న కూటమి నాయకులు

'ఆత్మకూరు' అభివృద్ధికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధికి ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో (చెర్లో రమణారెడ్డి భవన్) లో ఆత్మకూరు పట్టణ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గంలో పరిశ్రమలు లేక ఉపాధి నిమిత్తం ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారన్నారు. ఈ మెట్ట ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తే వలసల నివారణ తగ్గుతుందన్నారు. గతంలో దివంగత మాజీ మంత్రి గౌతమ్ రెడ్డి ఆత్మకూరు ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటుచేసి పరిశ్రమలను తీసుకు వస్తానని హామీలు ఇచ్చా రన్నారు. వచ్చిన పరిశ్ర మను బద్వేల్‌కు ఆనాటి ప్రభుత్వం తరలించిందన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వ మైనా వెనుకబడిన ఈ ప్రాంతం అభివృద్ధికి పరిశ్ర మలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకో వాలన్నారు. అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజ గోపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె అజయ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు గంట లక్ష్మిపతి , మూలివెంగయ్య లు మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని , సిపిఎం నాయకులు ఎం నాగేంద్ర , షేక్ గుల్జార్ బేగం , తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

సిపిఎం ఆత్మకూరు పట్టణ కార్యదర్శిగా డేవిడ్‌రాజు

మహాసభ అనంతరం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్య దర్శిగా కొప్పోలు డేవిడ్ రాజును తిరిగి కార్య దర్శిగా ఏకగ్రీ వంగా ఎన్నుకు న్నారు. మొత్తం ఏడుగురు సభ్యులు, ఒక ఆహ్వాని తుడితో కమిటీని ఎన్నుకున్నారు

ఇన్‌ఛార్జి మంత్రికి సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జిల్లాకు వచ్చిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్‌కు జిల్లా అధికారులు, మంత్రులు, టిడిపి రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం నగరంలోని జడ్‌పి సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న జిల్లా సమీక్షా మండలి సమావేశం లో పాల్గొనడానికి ఆయన నగరానికి విచ్చేశారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆయనకు ముందుగా ఆర్‌డిఓ అనూష, పలువురు అధికారులు మంత్రికి పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన రెడ్డి,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, మాజీ ఎంఎల్‌సి బీద రవిచంద్ర,స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధరరెడ్డి,ఆనం రంగమ యూర్ రెడ్డి, ఎస్‌పి కష్ణ కాంత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

పిల్లలకు చదువే పెద్ద ఆస్తి : పొంగూరు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే పెద్ద ఆస్తి చదువేనని మంత్రి పి. నారాయణ అన్నారు. ఆదివారం నగరంలోని కాపు భవన్లో ఉత్తమ మార్కులు సాధించిన బలిజ పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తోలుత విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ విజయ భాస్కర్,తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం మంత్రి నారాయణను బలిజ సంఘం నేతలు గజమాల, దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువే ఏకైక మార్గమని, చదువే పిల్లలకు ఇచ్చే ఆస్తి అన్నారు. విద్య నాగరికత నేర్పిస్తుందన్నారు. గతంలో తాను మంత్రిగా పనిచేసిన కాలంలో కాపు భవన్ నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా స్థలం మంజూరు చేయించి నిర్మాణానికి కషి చేశామన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 104 మంది విద్యార్థులకు రూ. 4 లక్షల 20 వేల ఆర్థిక సాయం అందించడం గొప్ప విషయమన్నారు. ఇందుకు సహకరించిన డాక్టర్ పోకల రవి ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి గారితో ఎన్నో ఏళ్లుగా పరిచయం ఉన్నప్పటికీ, విద్యా వంతులు రాజకీయాల్లోకి రావాలని చంద్రబాబు ఆహ్వానించడంతో 2014 సంవత్సరంలో రాజకీయాల్లోకి అడుగు పెట్టడం జరిగిందన్నారు. అదే క్రమంలో నూతన రాష్ట్ర రాజధాని నిర్మాణ బాధ్యతలను కూడా అప్పగించారన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గనుకుల కిషోర్, అళహరి సుధాకర్, బలిజ సామాజిక వర్గ నాయకులు అనిల్ కుమార్, చక్రధర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పురస్కారాలు అందిస్తున్న మంత్రి పి. నారాయణ

సమన్వ కమిటీ సమావేశంలో 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు :నెల్లూరు పార్లమెంటరీ సమన్వయ కమిటీ సమావేశంలో ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి, జనసేన, బిజెపిల సమన్వయ కమిటీ సమావేశంలో ఇన్‌ఛార్జి మంత్రి యన్.ఎండి ఫరూక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ , నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,జిల్లా శాసనసభ్యులు, ముఖ్య నేతలతో కలిసి ఇంటూరి పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి - సైదాపురం :మండలంలోని ఊటుకూరు గ్రామంలని చెత్త డంపింగ్ యార్డ్ వద్ద పేకాటాడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేశారు. సైదాపురం ఎస్‌ఐ తన సిబ్బందితో కలిసి పెకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వారి వద్దనున్న ఆరు సెల్‌ఫోన్లు, రూ. 5920 నగదు స్వాధీనం చేసుకున్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం : యుటిఎఫ్

ప్రజాశక్తి-కందుకూరు :యుటిఎఫ్ కందుకూరు, మలేటివారిపాలెం ,పొన్నలూరు మండల శాఖల స్వర్ణోత్సవ మహసభలు జిల్లా కార్యదర్శి పొం దగంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన కందుకూరులోని దాచూరి రామిరెడ్డి విజ్ఞాన భవన్లో ఆదివారం జరిగాయి. ప్రారంభ సభకి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ నవ కోటేశ్వరరావు, ప్రకాశం జిల్లా గౌరవాధ్యక్షులు జె కేశవరాజు, నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావు మాట్లాడుతూ అధ్యయనాన్ని పెంచుకొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడ ంతూ యుటిఎఫ్ ఆనాటి అనివార్య పరిస్థితుల కారణంగా 1974 ఆగస్టు 10న అవిర్భవించిందని, అప్పటినుండి స్వతంత్రంగా ఉమ్మడిగా అనేక పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిందన్నారు.. ప్రకాశం జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు జె కేశవరాజు మాట్లాడుతూ దాచూరు రామిరెడ్డి, మక్కెన కోటయ్యల త్యాగాలను మననం చేసుకో వాలన్నారు. సీనియర్ కార్యకర్తలను , ఉపాధ్యా యులను ఆయా మండల శాఖలు సన్మానించాయి. అనంతరం కందుకూరు పోలేటివారిపాలెం పొన్నలూరు మండలాల నూతన కార్యవర్గాలను ఎన్ను కున్నారు. యూటిఎఫ్ సీనియర్ నాయకులు టి నారాయణరావు, ముప్పరాజు కోటేశ్వరరావు, రహంతుల్లా ,మన్నం మాధవరావు, ఎం హను మంతరావు ,గొట్టిపాటి మాధవరావు, మక్కెన రమేష్ బాబు, సాలి సూరి నారాయణ ,ఎస్ జానయ్య , సిఐటియూ నాయకులు ఎస్ఎ గౌస్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

యుటిఎఫ్ కందుకూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా దామా కొండప నాయుడు, చిత్తూరి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. కందుకూరు దాచూరి రామిరెడ్డి భవన్‌లో ఆదివారం మహసభలు జరిగాయి. కమిటి గౌరవ అధ్యక్షులు - ఎస్కే రహమతుల్లా , అధ్యక్షులు - దామా కొండ నాయుడు ,ప్రధాన కార్యదర్శి - చిత్తూరు వెంకటేశ్వర్లు ,సహాధ్యక్షులు , ఎం మల్యాద్రి, సహాధ్యక్షురాలు - పాలూరు శారదా దేవి ,కోశాధికారి - ఎం వేణుగోపాల్ రెడ్డి ,మహిళా కార్యదర్శి - తాళ్లూరు సరోజ ఎన్నికైనారు.

వలేటివారిపాలెం యుటిఎఫ్ నూత కమిటీ

వలేటివారిపాలెం మండల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ముతకని హను మంతరావు, మన్నం మాధవరావు ఎన్నికయ్యారు .ఆదివారం కందుకూరు యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన మహాసభలో వలేటివారిపాలెం మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా చలమచర్ల శ్రీనివాసరావు, అధ్యక్షులుగా ముతకని హనుమంతరావు ,అసోసియేట్ అధ్యక్షులుగా బి రవి కిరణ్, జై మనోజ, ప్రధాన కార్యదర్శిగా మన్నం మాధవరావు, కోశాధికారిగా గళ్ళీ శ్రీనివాసులు, కార్యదర్శులుగా ఎం కల్పన, బి పావని ,ఏ రాధ ,ఎం రమేష్ బాబు, బి మధు బాబు, కండ్లగుంట శ్రీనివాసులు, కొత్తపల్లి శ్రీని వాసులు, అడిటర్‌గా నరసింహారావు ఎన్నికయ్యారు.

పొన్నలూరు మండల నూతన కమిటి ఎన్నిక

ప్రకాశం జిల్లా పొన్నలూరు మండల యుటిఎఫ్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సిహెచ్ లక్ష్మీనారాయణ, జి మాధవరావు ఎంపికయ్యారు. కందుకూరు యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం జరిగిన మహసభలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షులుగా కె మాల్యాద్రి,అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ, అసోసియేట్ అధ్యక్షులుగా టి సుబ్బారావు, ఎన్ తిరుమలేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా జి మాధవరావు, కోశాధికారిగా పి వెంకటేశ్వర్లు, కార్యదర్శిలుగా పి రజని,జి మాలకొండయ్య ,ఎస్కే జహంగీర్, టీ వెంకట్రావు , జయానదరావు,ఈ మహాలక్ష్మి ఐ శ్రీనివాసులు ఆడిటర్ గా జి రామకష్ణ ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న యూటియఫ్ రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావు

ఉద్యమాల వేగుచుక్క జక్కా వెంకయ్య

తోటపల్లిగూడూరు :పోరాటాల యోధుడు కామ్రేడ్ జక్కా వెంకయ్య అని కా ర్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమరాజు, మంగళ పుల్లయ్య పేర్కొన్నారు. మండలంలోని నరుకూరులో ఆదివారం జక్కా వెంకయ్య 94వ జయంతి జరిగింది. మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ వెంకమ రాజు, ముంగళం పుల్లయ్యలు ముఖ్య అతిథు లుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతగా జక్కా వెంకయ్య జిల్లా ప్రజలకు సుపరిచితులన్నారు .భూస్వామ్య కుటుంబంలో పుట్టి భూస్వామ్య విధానంపై తిరుగుబాటు చేసిన మహనీయుడు జక్కా అని కొనియాడారు. జక్కా వెంకయ్య రెండుసార్లు ఎంఎల్‌ఏగా పనిచేశారన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపక నాయకుల్లో ప్రముఖులు జక్కా వెంకయ్య అని శ్లాఘించారు.తొలుత వెంకయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించాచరు. టివి గూడూరు సిపిఎం మండల కమి టీ సభ్యులు బండి శౌరి, పచ్చ మధు, మారుబోయిన రా జా, ,మోచర్ల రాధయ్య, ఇనమాల కొండయ్య వేగురు వెంక య్య, కాల్తీ రెడ్డి రమణమ్మ పాల్గొన్నారు. చేవూరులో నాగమ్మకు మతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి సిపిఎం నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

జక్కా వెంకయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

గీత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం..

ప్రజాశక్తి - తోటపల్లిగూడూరు :గీత కార్మికుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామనిజై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అధ్యక్షులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం తోటపల్లిగూ డూరులో జై గౌడ్ ఉద్యమం సమావేశం జరిగింది. జై గౌ డ్ ఉద్యమం జిల్లా అధ్యక్షులు మన్నెం సుబ్రహ్మణ్యం గౌ డ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కిషోర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ్ సంఘాల ఐక్యత కోసం కృషి చేస్తానన్నారు. గౌడ సంఘాల సమస్యల పరిష్కారానికి జై గౌడ్ సంస్థ పనిచేస్తుందన్నారు. గీత కార్మికులు ఏకతాటి పైకి వచ్చి పోరాడిన నాడే సమస్యలు ప రిష్కారవుతాయని కిషోర్ గౌడ్ స్ప ష్టం చేశారు. జై గౌడ్ ఉద్యమం జిల్లా అధ్యక్షులు మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ కా ర్తీక వనభోజన కార్యక్రమం, కుల గురువు కౌండిన్య జయంతి వేడుకలు తెనాలిలో జరుగుతాయన్నారు. అందరూ హాజరై జయప్రదం చేయాలన్నారు. చిరంజీవి గౌడ్, కోసూరు నారాయణ గౌడ్, కష్ణ, కిషో ర్ వేణుగోపాల్, రమేష్ గౌడ్,సురేష్ గౌడ్. ఇతర మండలం లోని గౌడ నేతలు పాల్గొన్నారు.

బాచిన నాగమ్మకు సిపిఎం నివాళి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలం, చేవూరు గ్రామంలో సిపిఎం అభిమాని, ఆదర్శ మహిళగా పేరుగాంచిన బాచిన నాగమ్మ (86) శనివారం మతి చెందింది. ఆదివారం ఆమె అంత్యక్రియలు కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఆమె భౌతికకాయాన్ని పలువురు సిపిఎం నాయకులు సందర్శించి నివాళి అర్పించారు. విద్య గొప్పతనం గురించి అవగాహన ఉన్న నాగమ్మ తన బిడ్డలను బాగా చదివించింది. తన కుమారుడు బాచిన వెంకటేశ్వర్లు తిరుపతి, నెల్లూరు నగరాల్లో విద్యనభ్యసించారు. ఆ సమయంలో ఆయన ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. అనంతరం చేవూరు సిపిఎం నాయకులు నూతలపాటి నరసింహం కుమార్తె ఝాన్సీతో ఆయనకు వివాహం జరిగింది. అప్పటి నుంచి ఆయన తన తల్లి నాగమ్మ సహకారంతో పదిమందికి విద్యనందించాలనే లక్ష్యంతో పని చేశారు.1992లో కావలిలో బిఎన్ఆర్ స్కూలు ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులకు విద్యనందించారు. 2000 నుంచి చేవూరులో సాయి పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి పరిసర గ్రామాల పిల్లలు ఉన్నత చదువులకు వెళ్లేలా కృషి చేశారు. నాగమ్మ కుమారుడు, కుమార్తె అందరూ ఉన్నత చదువులు చదివి విదేశాల్లో స్థిరపడ్డారు. ఉన్నత భావాలు ఉన్న నాగమ్మ గ్రామంలో సిపిఎం అభిమానిగా, ఆదర్శవంతమైన మహిళాగా పేరుగడించారని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. నాగమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించినవారిలో సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, కావలి ప్రాంత నాయకులు తాళ్లూరి మాల్యాద్రి, సిపిఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఏరియా కమిటీ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, ప్రజానాట్యమండలి నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు, చేవూరు సిపిఎం నాయకులు, నూతలపాటి వెంకటేశ్వర్లు, ఇరువురి బ్రహ్మయ్య, వర్ధినేని సిద్దయ్య, చేవూరి రాజగోపాల్, దణ్యాసి పిచ్చయ్య, నాగమ్మ కుటుంబ సభ్యులు ఉన్నారు.

నాగమ్మ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

నాగమ్మ (ఫైల్)

డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు :డివైఎఫ్ఐ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని 54వ డివిజన్లోని జనార్ధన్ రెడ్డి కాలనీ,16వ డివిజన్లోని గుర్రాల మడుగు సంఘం,15వ డివిజన్లో సిపిఎం ఆఫీస్ సెంటర్,14 వ డివిజన్లోని గౌడ హాస్టల్ సెంటర్ ,29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్ ప్రాంతాలల్లో డివైఎఫ్ఐ జెండాలను ఘనంగా ఆవిష్కరింపచేశారు. డివైఎఫ్ఐ నగర, జిల్లా కార్యదర్శులు నరసింహ, రమణ మాట్లాడారు. డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డివైఎఫ్ఐ సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. 1980లో పంజాబ్ రాష్ట్రంలోని లూధియానా అనే ప్రాంతంలో ఏర్పడి అందరికీ విద్య, అందరికీ ఉపాధి కావాలంటూ 7 మంది సభ్యులతో ఏర్పడిన యువజన సంఘం నేడు భారతదేశంలోనే అతిపెద్ద సంఘంగా గుర్తింపు పొందిందన్నారు.. జిల్లాలో మతోన్మాదానికి రౌడీయిజానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నడిపిన చరిత్ర జిల్లా డివైఎఫ్ఐకు ఉందన్నారు. కేవలం పోరాటాలే కాకుండా సేవా కార్యక్రమాల డివైఎఫ్ఐ చేసిందని గుర్తుం చేశారు. కేంద్రంలో,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం,ప్రభుత్వ పరిశ్రమల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, యువతలో దేశభక్తి భావాలను పెంపొందించడానికి డివైఎఫ్ఐ చేసే పోరాటాల్లో యువతి, యువకులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని 16 వ డివిజన్ లోని యువతతో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కమిటీకి నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్ శ్రీనివాస్ పి సతీష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. డివైఎఫ్ఐ మాజీ నాయకులు జి నాగేశ్వరరావు, కాయం శ్రీనివాసులు, సూర్యనారాయణ, అల్లంపాటి శ్రీనివాసులు, షేక్ జాఫర్, కే రమణారెడ్డి, ఏ ఆనంద్ కుమార్, డివైఎఫ్ఐ నాయకులు తిరుపతి జగదీష్ ,సురేష్, శేఖర్, కుమార్, చిన్న ,ఆనంద్, కళ్యాణ్, వెంకటేష్ ,శశి ,స్రవంత్ ,శీను, అభి, పాల్గొన్నారు.

29వ డివిజన్ ప్రాంతంలో : 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్ నందు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి గోను చైతు పాల్గొని డివైఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉందన్నారు. గతంలో డివైఎఫ్ఐ చేసిన పోరాటాల ఫలితం గానీ మెగాడీఎస్సీ ప్రకటిం చిందన్నారు. ప్రభుత్వాలు ఇకనైనా యువతి యువకులకు అర్హతకు తగిన ఉద్యోగాలను కల్పించాలని అలాగే ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరారు 29వ డివిజన్ ఇంచార్జి సయ్యద్ రఫీ అహ్మద్ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు మతోన్మాద భావజాలం విరిగిపోతుందని అన్నారు హిందూ ముస్లిం క్రైస్తవులు అన్ని మతాల ఐక్యతే ఈ దేశానికి బలం అని తెలిపారు అలాగే మతోన్మాదాన్ని డివైఎఫ్ఐ ఎదుర్కొంటుందని తెలిపారు మహాత్మా గాంధీ నగర్ లోని యువతి యువకులు స్థానిక సమస్యల పరిష్కారానికై కషి చేయాలని కోరారు అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చర్యలను అరికట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి షేక్ జావిద్ డివైఎఫ్ఐ నాయకులు సయ్యద్ అర్షద్ షేక్ సందాని సయ్యద్ సమీర్ షేక్ షఫీ మరియు ఆవాజ్ నాయకులు షేక్ గౌస్ పీర్ షేక్ నజీర్ పాల్గొన్నారు.

బాలాజీ సెంటర్‌లో జెండా ఎగురవేస్తున్న నాయకులు

29వ డివిజన్‌లో..

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారి చైతన్య

ముఖాముఖి

ప్రజాశక్తి-నెల్లూరు

ఆహార పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కార్పొరేషన్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య తెలియజేశారు. నగరంలోని కొన్ని హోటళ్లకు, రెస్టారెంట్లకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి పలు పనుల నిమిత్తం విచ్చేసే పనులన్నీ పూర్తి చేసుకొని ఆకలితో ఫలానా హోటల్‌కు వెళ్ళి భోజనం చేస్తే ఇంటిలో తిన్న విధంగా ఉంటుందని తృప్తి చెందే వారు అనేక మంది ఉన్నారు. అంతే కాకుండా వైద్యం కోసం వచ్చిన వారు, చికిత్స పొందుతున్న వారు భోజనం చేసేందుకు, సామాన్య మానవునికి సైతం అందుబాటులో ఉన్న ధరలతో భోజనం పెట్టే హోటల్స్ ఉన్నాయి. అయితే ఇటీవల కాలంలో అటువంటి హోటల్స్‌లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాల్లో విషపూరితమైన ప్రాణులు చనిపోయి ఉన్న కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. అటువంటి హోటల్స్‌పై ఎటువంటి చర్యలు తీసుకున్నారో ఆయన మాటల్లో...

ప్రశ్న: నగర, రూరల్ నియోజకవర్గ పరిధిలో చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదని, చెత్త సేకరణ వాహనాలు వచ్చి సేకరించిన వ్యర్థాలు డంపింగ్ యార్డ్ వరకు తరలించే క్రమంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో చెత్త కొంత మేరకు రహదారులపైన పడిపోతుందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ సమస్య మీ దృష్టికి వచ్చిందా.. నివారణకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు..?

జవాబు: తాను కార్పొరేషన్ పరిధిలో ఆరోగ్యశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఈ సమస్యపై పలు ఫిర్యాదులు వచ్చిన మాట వాస్తవమే. త్యం డివిజన్లలో పర్యటించి ఇంటింటికి వాహనాలు వచ్చి వ్యర్థాలు సేకరిస్తుంది.. సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తున్నాయా.. లేదా.. తనిఖీలు చేపట్టాం. ఇటీవల స్థానిక అల్లీపురం ప్రాంతంలోని డంపింగ్ యార్డును పరిశీలించాం. ఆ సమయంలో యార్డు లోపల వరకు చెత్త సేకరణ వాహనాలు వెళ్లకుండా గేటు సమీపంలోనే వ్యర్థాలు వేస్తున్నట్లు గమనించి, అలాంటి విధానం సరికాదని సిబ్బందిని హెచ్చరించాం. తడి పొడి చెత్తను తప్పనిసరిగా విడివిడిగా సేకరించి డంపింగ్ కూడా విడివిడిగా చేయాలని ఆదేశించాం. కార్యాలయంలోని సంబంధిత విభాగం అధికారులకు తెలియజేశాం. అనంతరం డంపింగ్ యార్డు పక్కన నిర్మించిన స్క్రాప్ షెడ్‌ను పరిశీలించి, వారు నగరపాలక సంస్థ ద్వారా ట్రేడ్ లైసెన్సు పొందారా.. లేదా.. అన్నది పరిశీలించాం.

ప్రశ్న: ఇటీవల నగరంలోని కొన్ని హోటళ్లలో ఆహార పదార్థాలు తయారు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలను పాటించడం లేదని భోజన ప్రియులు విమర్శలు చేస్తున్నారు. దానిపై మీ స్పందన ఏమిటి..?

జవాబు: ఇటీవల కాలంలో ఆహార నాణ్యతపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో నగరంలోని ఆచారి వీధిలోని రియాజ్ బిర్యానీ హోటల్‌ను ఆకస్మిక తనిఖీలు చేశాం. తనిఖీల్లో భాగంగా వంటశాల, స్టోర్ రూములో కార్పొరేషన్ ఆరోగ్య శాఖ నిర్ధేశించిన ప్రమాణాలను పాటించడం లేదని గుర్తించాం. వీరిపై ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాం.

ప్రశ్న: రహదారులపై పశువులు సంచారం చేస్తూ వాహన ప్రమాదాలకు కారణమవుతున్నాయి. కొన్ని సమయాల్లో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. నగరంలో కూరగాయల మార్కెట్ సమీపంలో ఎక్కువగా కనిపిస్తుంది. ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు: ప్రధాన రోడ్లపై వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, వాటిని గోశాలకు తరలిస్తామని ఇప్పటికే సంస్థ అధికారులు హెచ్చరికలు జారీ చేశాం. కమిషనర్ సూర్యతేజ ఆదేశాల మేరకు సంచార పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వెటర్నరీ వైద్యుల నేతృత్వంలో రెండు బృందాలు ఆర్టీసీ బస్టాండ్, పాత మున్సిపల్ కార్యాలయం రోడ్డు, కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో రోడ్లపై సంచరిస్తున్న 8 పశువులను కల్లూరుపల్లి గోశాలకు తరలించి ఏర్పాటు చేశాం. వాహన ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. పశువులను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుంది. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాల్లోనే ఉంచుకోవాలని, రోడ్లపై వదిలితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించాం. స్పెషల్ డ్రైవ్‌ను నగర వ్యాప్తంగా ప్రతిరోజూ నిర్వహించి సంచార పశువులను తరలిస్తామని ఉత్తర్వు లు జారీ చేశాం. ఈ కార్యక్రమాలన్ని వెటర్నీ వైద్యుల సహకారంతోనే నిర్వహిస్తున్నాం.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

చంద్రబాబు పాలనలో రోడ్లకు మహర్దశ

ప్రజాశక్తి-కొడవలూరు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రోడ్లకు మహర్దశ వచ్చిందని సంక్రాంతి నాటికి గుంతలు రహిత ఆంధ్రప్రదేశ్ అందిస్తామని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఆమె ఆదివారం మండల కేంద్రమైన కొడవలూరు గేట్ సమీపంలో జరిగిన గుంతలు రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో తట్ట మట్టి కూడా వేయలేదని ఖాళీ ఖజానాతో రోడ్ల నిర్మాణం సాధ్యం కాదు కాబట్టి సిఎం చంద్రబాబు నాయుడు గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. సంక్రాంతి పండుగలోగా రాష్ట్రమంతా గుంతలకు ప్యాచ్ వర్కులు చేసి గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దుతామన్నారు. కోవూరు నియోజకవర్గానికి కోటి 5 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. గుంతలేని కదా అని నాణ్యతలో నిర్లక్ష్యం చేస్తే సహించనన్నారు. నాణ్యత లోపిస్తే అధికారులు బాధ్యతాని హెచ్చరించారు. గుంతల ప్యాచ్‌వర్క్ పనులను అధికారులు పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కోటంరెడ్డి అమరేందర్ రెడ్డి, టిడిపి నాయకులు మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, జివిఎన్ శేఖర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, నూర శ్రీనివాసులు రెడ్డి, వంశీకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెయింటింగ్ పోటీలో గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీకి చెందిన విద్యార్థిని తండ్రి గోవాల రమణ, గోవాలో బాలశైలజ కుమార్తె గోవాలా అక్షయ ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతూ పెయింటింగ్ ఆర్ట్స్‌పై మక్కువ చూపుతూ ఉంది. శనివారం ఒంగోలు పట్టణంలో నిర్వహించిన జాతీయ ఆర్ట్స్ ఫెస్టివల్‌లో గోవాల అక్షయ వాతావరణం కలుషితమవుతున్న గాలి, నీరు, భూమిపై పెయింటింగ్ వేసి పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. పెయింటింగ్ పోటీలలో జాతీయస్థాయి అవార్డులు, ప్రపంచ రికార్డులు సాధించిన అకాడమీ కళాయజ్ఞ అండ్ నెక్స్ట్ మేకర్స్ వారి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పలు జిల్లాల పాఠశాలల నుండి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. పెయింటింగ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి మాజీ జెడ్‌పి చైర్మన్ ఎన్‌టిఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు గోల్డ్ మెడల్ ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం అందిస్తే మరింత ముందుకు సాగుతారని తల్లిదండ్రులు పిల్లలపై ప్రేమను చూపుతూ వారి ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు పంచాయతీ రాజా వీధిలో ఉన్న సాయిబాబా గుడి కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో వందలాదిమంది ఉచిత సేవలను పొందారు. ఈ మెడికల్ క్యాంపులో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. నెల్లూరు శ్రీవత్స చెస్ట్, చిల్డ్రన్స్ క్లినిక్ వారు శ్రీ బచ్చు అమర చారిటబుల్ ట్రస్ట్, బిట్రగుంట వారి సహకారంతో పసుపులేటి శేషయ్య ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ క్యాంపులో ఊపిరితిత్తులు, శ్వాస కోసి వ్యాధి నిపుణులు డాక్టర్ కె.కళ్యాణి దగ్గు, జలుబు, ఉబ్బసం, ఆయాసం, ఊపిరితిత్తులోని కేన్సర్, పొగ తాగే వారిలో వచ్చే నెమ్ము, గురక వంటి వ్యాధులను పరీక్షిస్తారని, చిన్నపిల్లలు పురిటి పిల్లల వైద్యులు డాక్టర్ కె.చిరంజీవి పిల్లలలో నెలలు తక్కువ, బరువు తక్కువ, ఆయాసం, ఫిట్స్, పురిటి పిల్లల్లో వచ్చే కామెర్లు వంటి వ్యాధుల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, బత్తుల రవిచంద్ర, షమీవుల, డబ్బేరు శ్రీధర్, జర్నలిస్ట్ శ్రీనివాసులు, హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు.

వ్యాయామం తప్పనిసరి

ప్రజాశక్తి-బిట్రగుంట

మారుతున్న కాలాన్ని బట్టి ప్రతిఒక్కరూ తప్పనిసరిగా అరగంట పాటు వ్యాయామం చేయాలని బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు బోయపాటి సుధాకర్ నాయుడు పేర్కొన్నారు. బిట్రగుంట వాకర్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఆదివారం బోయపాటి సుధాకర్ నాయుడు ఏర్పాటు చేసిన ట్రీట్‌లో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయపాటి సుధాకర్, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సర్జన్‌రాజ్, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, అసోసియేషన్ ఫౌండర్ కుందుర్తి శ్రీనివాసులు మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా ప్రతిరోజు అరగంట పాటు వ్యాయామం చేయడం వల్ల రోగాలు దరి చేరవని, వ్యాయామం చేయడం వల్ల రోజంతా ఆనందంగా ఉల్లాసంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిట్రగుంట వాకర్స అసోసియేషన్ సభ్యులు జిలాని, జనార్ధన్, సత్యనారాయణ, మన్యం శ్రీనివాసులు, మురళి, శేఖర్‌బాబు, శ్యామ్‌సుందర్, సీనియర్ జర్నలిస్టు ఏనుగుల ప్రభాకర్‌రెడ్డి, తోటపల్లి ఎజ్రా, సుబ్బరాయుడు, ప్రభావతి, ప్రయివేటు పాఠశాల కరస్పాండెంట్‌లు గోపిశెట్టి శ్రీ హరిబాబు, మనోహర్ నాయుడు, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన బాధితులు

టిడిపి మద్దతుదారులపై దాడి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఇందుకూరుపేటలో టిడిపి మద్దతుదారులపై వైసిపి మద్దతుదారులు విచక్షణ రహితంగా దాడి చేసిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. ఇందుకూరుపేట హరిజనవాడకు చెందిన వంశీ, అవినాష్ అనే యువకులపై అదే ప్రాంతానికి చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ పనిచేస్తున్న చలం వెంకటేష్, చలం రాహుల్, చలం మురళి, చలం మహేష్, ఈదురు చిన్న అనే వ్యక్తులు కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేసినట్లు తెలిపారు. విరాయడ వదిలి దగ్గర నుండి ఈ వాగ్వాదం ప్రారంభమైంది, పథకం ప్రకారం దాడి చేశారని బాధితులు వాపోయారు. దాడికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉండే షెడ్యూల్ కులాల నిరుద్యోగ యువకులు, గ్రామ ఉద్యోగ వికాస్ యోజన పథకం కింద, ఎలక్ట్రిక్ కమ్మరి చక్రానికి సంబంధించి, నైపుణ్యంపై ఎపిఎస్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారని పది రోజుల లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఒ పి.ప్రసన్న కుమారి ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని షెడ్యూల్ కులాల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పూర్తి వివరాల కోసం నెల్లూరు ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె తెలియజేశారు.

మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

సర్పంచ్ కుటుంబానికి మేకపాటి పరామర్శ

ప్రజాశక్తి-వరికుంటపాడు

నాదెండ్ల పెద్దరంగయ్య (ఫైల్)

మండలంలోని ఎర్రంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వైసిపి సీనియర్ నాయకులు, మేకపాటి కుటుంబానికి విధేయులు నాదెండ్ల పెద్దరంగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం ఉదయగిరి నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, వైసిపి నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నాదెండ్ల పెద్దరంగయ్య మరణం తీరని లోటు అని పార్టీ కోసం ఎంతో కష్టపడే వారని మొదటి నుంచి మేకపాటి కుటుంబానికి ఆయన విధేయుడు అని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు మేకపాటి కుటుంబం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని హామీనిచ్చారు. అధికారం ఉన్నా.. లేకున్నా.. వైసిపి నాయకులకు కార్యకర్తలకు మేకపాటి కుటుంబం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఎఎస్ పేట

మండలంలోని చౌటభీమవరం పంచాయతీ పరిధిలోని తిమ్మానాయుడుపల్లిలో గ్రామ దేవత పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గత 100యేళ్ల క్రితం ఉన్న పోలేరమ్మ గుడి మరుగున పడటంతో ఆస్థానంలో నూతన గుడి నిర్మాణానికి గ్రామస్తులు స్వీకార చుట్టారు. ప్రధాన అర్చకులు బ్రహ్మయ్య స్వామి తో పాటు ఐదు మంది అర్చకులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నవగ్రహాలకు పూజలు చేశారు. మనసా వాచా కర్మణా త్రికరణ శుద్ధితో అమ్మవారికి పూజ నిర్వహిస్తే గ్రామం అభివృద్ధి చెందుతుందని అర్చకులు భక్తులకు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హోమాన్ని నిర్వహించి, నవధాన్యాలతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గుడి నిర్మాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి వందలాది భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్మాణదాత నాగిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తిరుపతిరెడ్డితో పాటు వైసిపి నాయకులు తిరుమలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి మిస్సింగ్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేటలో మతి స్థిమితం లేని యువ కుడు తప్పిపోయాడని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఘటన చోటు చేసుకుంది. వివరాల మేరకు.. ఎఎస్‌పేట దర్గాకు కర్ణాటక రాష్ట్రం బసవకళ్యాణ్ మండలంకు చెందిన తడోలా గ్రామస్తులైన, సయ్యద్ మక్బూల్ షా, అక్తర్‌బీల కుమారుడు సయ్యద్ నజీర్‌షా అనే 24యేళ్ల యువకుడు గత15 రోజుల నుంచి కొంచెం మతిస్థిమితం లేని వ్యక్తి కనబడుటలేదని, అతనికి కొంచెం ఆరోగ్య పరిస్థితి బాగోలేక దర్గాకు వచ్చారని, ఆచూకీ తెలిసిన వారు 8150004886 నెంబర్‌కు ఫోన్ చేసి చేసి తెలియజేయగలరని కోరుతున్నామన్నారు. ఆచూకీ తెలిపిన వారికి తగిన పారితోషకం ఇస్తామని తెలిపారు. గత నాలుగు రోజుల క్రితం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశామన్నారు. వారు కూడా మా అబ్బాయి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపులు చేస్తున్నారు.

నీటి నిల్వకు కృషి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

కనిగిరి రిజర్వాయర్‌లోని పూడిక తీసి 4 టిఎంసిల నీటిని నిల్వ ఉంచేందుకు కృషి చేస్తానని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణ పరిధిలోని కనిగిరి రిజర్వాయర్ కస్టర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో ఆదివారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు, కొడవలూరు, విడవలూరు రైతుల కోరిక మేరకు నారుమళ్ళ అవసరాల నిమిత్తం సదరన్ ఛానల్ ద్వారా 100 ఈస్ట్రన్ ఛానల్ ద్వారా 80 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. కనిగిరి రిజర్వాయర్‌లో గత కొంతకాలంగా పూడిక తీయని కారణంగా పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేయడం లేదన్నారు. ఈ విషయం గురించి రైతుసంఘం నాయకులు తమ దృష్టికి తీసుకెళ్లగా రిజర్వాయర్‌లోని పూడిక తీయించడమా, కరకట్ట ఎత్తు పెంచి పటిష్టంగా చేయించడమా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వారి సలహాలు తీసుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రిజర్వాయర్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సోమశిల జలాశయంలో ప్రస్తుత నీటిమట్టం 66 టిఎంసిలు ఉండగా సంగం బ్యారేజ్ నుంచి 500 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో కనిగిరి రిజర్వాయర్‌కు వస్తుందన్నారు. జిల్లాలోని డెల్టా ప్రాంత రైతులకు ఎటువంటి సాగునీటి సమస్య రానివ్వనని ఆమె వెల్లడించారు. కనిగిరి రిజర్వాయర్‌ను ఆధునికరించి అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా చేసేందుకు కృషి చేస్తానని ఆమె హామీనిచ్చారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, కమిషనర్ లింగంశెట్టి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిడిఒ శ్రీహరి, ఎర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, ఇరిగేషన్ అధికారులు, ఇతర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గేట్లు తిప్పుతున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-దగదర్తి

రక్తదాన చేస్తున్న నాయకులు

సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఎ జక్కా వెంకయ్య జయంతి, గోపసాని వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా దగదర్తిలో నిర్మించి ఉన్న జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, మహిళా సంఘం నాయకురాలు జక్కా శేషమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఎ జక్కా వెంకయ్య దగదర్తి, మంగమూరు కాలువను ఆధునికీకరణ కోసం ఎంతో కృషి చేశారన్నారు. అంతేగాక ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి అని కొనియాడారు. అదేవిధంగా సీనియర్ సిపిఎం నాయకులు గోపసాని వెంకటేశ్వర్లు మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక ప్రజా కార్యక్రమంలో ముందుండి నడిపించిన వ్యక్తి అని వారన్నారు. ఇలాంటి వ్యక్తులు లేకపోవడం ప్రజలకు తీరని లోటు అని వారన్నారు. సిఐటియు జిల్లా నాయకులు అజయ్‌కుమార్, కెవిపిఎస్ నాయకుడు రఘురామయ్య, సిపిఎం మండల కన్వీనర్ గోపసాని రమేష్, విద్య చరణ్, రాము, పాటీ భాస్కర్, ఎస్‌కె రషీద్, చల్లా మాల్యాద్రి, కాలేషా, పెరికల మాల్యాద్రి, ఒంటేరు సుధాకర్, గురజాల వెంకటేశ్వర్లు, ఇంజన్ సుబ్బయ్య, మంద మహేష్, విక్సిని ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిల్ అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి

అంగవైకల్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి దంపతులు ఆదివారం ట్రైసైకిల్‌ను అందజేశారు. మండల పరిధిలోని సంజీవరావు పల్లి గంగులవారి చెరువు గ్రామానికి చెందిన బడబాగ్ని కేశవరాజు యాక్సిడెంట్‌లో ఓ కాలు కోల్పోయాడు. ఊత కర్రల సహాయంతో నడిచే కేశవరాజు కాలు తీసి కాలు వేయడమే కష్టంగా ఉండేది. అంగవైకల్యంతో నడవలేని నిస్సహాయులకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలోని విపిఆర్ ఫౌండేషన్ ద్వారా బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్ ఇస్తున్నారని తెలుసుకున్న వారు నెల్లూరు నగరంలోని మాగుంట లే అవుట్‌లోని విపిఆర్ నివాసానికి చేరుకున్న కేశవరాజు వేమిరెడ్డి దంపతులకు తన దీనస్థితిని వివరించాడు. వెంటనే స్పందించిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బడబాగ్ని కేశవరాజుకు ఎలక్ట్రానిక్ ట్రైసైకిల్ అందజేశారు. నడవలేని నిస్సహాయ స్థితిలో ఉన్న తనకు ట్రైసైకిల్ అందజేసిన వేమిరెడ్డి దంపతులకు కేశవరాజు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

రివ్యూ సమావేశంలో కృష్ణారెడ్డి గళం

ప్రజాశక్తి-కావలి

రివ్యూ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం డిస్ట్రిక్ రివ్యూ కమిటీ మీటింగ్‌లో రైతుల కష్టాలపై ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడారు. కావలి నియోజకవర్గ పరిధిలో అనేక కాలువలు పూడిపోయి ఉన్నాయని, మైనర్ ఇరిగేషన్ అధికారులు పనుల్లో జాప్యం చేస్తున్నారని తెలిపారు. చెరువులకు సంబంధించి కలుజులు దెబ్బతిని ఉన్నాయని, ఇరిగేషన్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కాలువల మీద ప్రతేడాది ఆరు నెలలపాటు లస్కర్లు పని చేస్తుంటారని, వారికి ఒఎంఅండ్ఆర్ ఫండ్స్ ద్వారా జీతాలు చెల్లించే ఆనవాయితీ ఉందన్నారు. వెంటనే వారికి జీతాలు చెల్లించకుంటే, సక్రమంగా పంటలకి నీరందే పరిస్థితి ఉండదని తెలిపారు. కావలి నియోజకవర్గంలో 73 మైనర్, పంచాయతీ రాజ్ చెరువులు ఉన్నాయని, ఇటీవల భారీ వర్షాల వల్ల చాలా చెరువులకు గండ్లు పడే పరిస్థితి వచ్చిందని, వెంటనే మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మేజర్ ఇరిగేషన్ విభాగం పనిచేసినంతగా, మీడియం, మైనర్ ఇరిగేషన్ విభాగాలు పనిచేయడం లేదని తెలిపారు. రైతులకు నీళ్లించేందుకు చెరువుల కలుజులు సరిలేవన్నారు. ఇంజన్లతో తోడాల్సిన పరిస్థితి ఉందని, ఎఫ్‌డిఆర్, ఎన్ఆర్‌జిఎస్, ఒఎంఅండ్ఆర్ నిధుల నుంచి అయినా నిధులు ఇవ్వాలన్నారు. కావలి చెరువు కిందే 25లక్షల ఎకరాల్లో వరి సాగు అవ్వాల్సి ఉందన్నారు.

విజ్ఞాన విహార యాత్ర

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తెలుగు భారతి సేవాసమితి సభ్యులు కార్తీకమాస సందర్భంగా భైరవకోన, ఘటిక సిద్ధేశ్వరం, ఉదయగిరి దుర్గంలను సందర్శించి అక్కడ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి ఎపి వేంకటరెడ్డి, గౌరవాధ్యక్షులు గోవిందరెడ్డి, సహాధ్యక్షులు కొల్లా వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు ఎస్‌వి రమణయ్య, కెవి శేషారెడ్డి, నారాయణ రావు, నారసింహా రెడ్డి కె.రవీంద్ర కుమార్, రఘురామిరెడ్డి, గంజి పెంచల య్య, ఎన్ వెంకయ్య, సుబ్బారెడ్డి, కె సుధా కర్, కృష్ణయ్య, సాయిబాబా, రజనీ ప్రియ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఫరూక్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్ ఎమ్‌డి ఫరూక్‌ను టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివారం నెల్లూరు లోని ఆర్అండ్‌బి అతిథి భవనం లో మంత్రిని మర్యాదపూర్వకంగా చెంచలబాబు యాదవ్ కలసి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా నియోజకవర్గ రాజకీయ పరిణామాలపై చర్చించారు. దీపావళి సందర్భంగా మహిళలకు శుభవార్త చెప్పి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్‌ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రజల ఆదరణ దీవెనలు వాడవాడల వెల్లువెత్తుతున్నాయని చెంచల బాబు యాదవ్ తెలిపారు. అలాగే మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటనలో పరిశ్రమలు తీసుకు రావడంపై వారితోపాటు శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొనడంపై నియోజకవర్గంలో నిరుద్యోగ యువత వలస వాసులు మెట్టప్రాంత గ్రామీణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ప్రీప్రైమరీ టీచర్స్‌కు శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అపుస్మా ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని శ్రీధర్ గార్డెన్స్‌లో ఆదివారం ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గ ప్రీప్రైమరీ టీచర్స్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని స్టేట్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్, జిల్లా కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణారెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరత్నం ఇతర గౌరవ కరస్పాండెంట్స్ పాల్గొన్నారు. కార్యక్రమానికి శిక్షణ ఇవ్వడానికి హైదరాబాద్ నుంచి గుంటూరు కృష్ణజ్యోతి విచ్చేసి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రీప్రైమరీ పాఠశాలల 106 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-వింజమూరు

నూతనంగా ఎన్నికైన కమిటీ

వింజమూరులోని జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల మహాసభలో ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి జి వి చలపతిశర్మ, ఎన్నికల అధికారిగా బలరామయ్య, పరిశీలకులుగా చెంచలబాబు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ప్రస్తుతం జరుగుతున్న విద్యా సమస్యలపై చర్చించారు. ఈనాటి విద్యావిధానం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సభా కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు యుటిఎఫ్ మండల కమిటీలు నివేదికలో సమర్పించారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు వై.పరమేశ్వరరావు, అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మంచాల వీరాంజనేయులు, జిల్లా కౌన్సిలర్స్ జి చంచల బాబు, పి సుబ్బారావు, సిహెచ్ శివకుమార్, సహా అధ్యక్షులుగా వసంత కుమారి, నరసింహారావు లను ఎన్నుకున్నారు.